# భవిత


డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
ఎమ్మెస్సీ (మాథ్స్), ఎం.బిఇడి, ఎం.ఏ (తెలుగు), ఎం.ఏ (సంస్కృతం) ఎం.ఏ (ఆస్ట్రాలజీ - గోల్డ్‌మెడలిస్ట్), పీ.జీ. డిప్లొమా ఇన్ ఇంజనీరింగ్ వాస్తు, ఎం.సి.వై.టి (యోగా), పీ.జీ. డిప్లొమా ఇన్ ప్రొఫెషనల్ కౌన్సెలింగ్, బీ.ఎల్.
జ్యోతిష్య వాస్తు పండితురాలు
శివం రోడ్, హైదరాబాద్. ఫోన్- 8143383814
www.padmajaastro.com




# గ్రహదోషం-పరిహారాలు

మానవుని దైనందిన జీవితంలో అనేక సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. జ్యోతిష్యం పై నమ్మకం ఉన్నవారు సమస్యలకు కారణం అయిన గ్రహాన్ని పూజించి ఆ గ్రహానుగ్రహం పొంది తత్సంబంధమైన బాధల నుండి విముక్తి పొందుతూ ఉంటారు. జ్యోతిష్య పరిజ్ఞానం లేనివారు కూడా వారికి కలుగుతున్న కష్టాలకు కారణమైన గ్రహాన్ని తెలుసుకొని ఆ గ్రహశాంతి మార్గాలు తెలుపడానికి ఈ వ్యాసం ముఖ్యోద్దేశ్యం. ముందుగా గ్రహరాజు అయిన సూర్య భగవానుడి గురించి తెలుసుకుందాం...

### రవి గ్రహదోషం...

ఎవరి జాతకం లోనైతే రవి బలహీ నంగా ఉంటాడో... వారికి అనారోగ్యం, అధికారుల నుండి వేధింపులు, తండ్రి లేదా పుత్రుల నుండి వ్యతిరేకత, నేత్ర, గుండె సంబంధ వ్యాధులు, తండ్రి తరుపు బంధువు లతో విరోధాలు, ఏదైనా సాధించాలనే పట్టు దల లేకపోవడం, ఆత్మవిశ్వాసం లేకపోవడం వంటి సమస్యలను తమ దైనందిన జీవితంలో ఎదుర్కొంటారు. వీరు సూర్యగ్రహ అను గ్రహం కొరకు ప్రతిరోజూ సూర్య నమస్కారం చేయ డం, ఆదిత్య హృ దయం పారా య ణ, గోధుమ లేదా గోధుమలతో తయారు చేసిన ఆహార పదార్థా లు దానం చేయడం వంటివి చేయాలి. తండ్రి, తండ్రితో సమానమైన వారిని గౌరవించటం వల్ల రవి గ్రహ దోషం తొలిగిపోతుంది.




### చంద్ర గ్రహదోషం...

జాతక చక్రంలో చంద్రుడు బలహీనంగా ఉన్నప్పుడు... మనస్సు నిలకడగా లేకపోవుట, భయం, అనుమానం, చదువులో అభివృద్ధి లేకపోవడం, తల్లి ఆరోగ్యం సరిగా లేకపోవడం, స్త్రీల తో విరోధం, మాన సిక వ్యాధులు, రాత్రుళ్ళు సరిగా నిద్రపట్టకపోవడం, అధిక కోరికలు, శరీరం ఎదుగల సరిగా లేకపో వడం, బరువు తక్కువగా ఉండటం, స్త్రీలకు గర్భాశయ వ్యాధులు మొ॥ సమస్యలు ఎదురవుతాయి. చంద్రగ్రహ అనుగ్రహం కొరకు మాతృసమానమైన స్త్రీలను గౌరవిం చడం, బియ్యం దానం చేయడం, పాలు, మజ్జిగ వంటి పదార్థాలు భక్తులకు, చిన్న పిల్లలకు పంపిణీ చేయడం, శివునికి ఆవుపా లతో అభిషేకం జరిపించడం, పార్వతీదేవి అష్టోత్తర పారాయణం చేయడం ద్వారా చంద్రగ్రహ అనుగ్రహం పొందవచ్చు.



### కుజ గ్రహదోషం...

కుజుడు జాతక చక్రంలో బలహీ నంగా ఉంటే... ధైర్యం లేకపోవు ట, అన్నదమ్ముల తో సఖ్యత లేకపో వుట, భూమికి సంబంధించిన వ్యవహారాల్లో నష్టాలు, కోర్టు కేసులు, రౌడీల వల్ల ఇబ్బం దులు, అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు, పోలీసుల వల్ల వేధింపులు అప్పులు తీరకపోవడం, ఋణదాతల నుండి ఒత్తిడి, రక్తసంబంధమైన వ్యాధులు, శృంగారంలో ఆసక్తిలేకపోవడం, కండరాల బలహీనత, రక్తహీనత, సమస్యలను ఎదుర్కొనే ధైర్యం లేకపోవడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. ఇలాంటి ఇబ్బందులు తొలగిపోవాలంటే... సుబ్రహ్మణ్యస్వామి, ఆంజనేయ స్వామి ఆరాధన చేయాలి. హనుమాన్ చాలీ సా పఠించాలి. కందులు దానం చేయాలి. పగడపు ఉంగరం ధరించాలి. ప్రతి మంగళ వారం నియమంగా ఉండటం, అన్న దమ్ము లకు సహాయం చేయడం, వారి మాటలకు విలువనివ్వడం, స్త్రీలు ఎర్రని కుంకుమ, ఎరుపురంగు గాజులు ధరించడం వల్ల కుజ గ్రహ దోషం నుండి విము క్తి పొంద వచ్చు.



### బుధ గ్రహదోషం...

బుధగ్రహ దోషం ఉన్నవారు నరాల బలహీనత, జ్ఞాపకశక్తి లేకపోవుట, చదువు లో అభివృద్ధి లేకపోవుట, నత్తిగా మాట్లాడడం, వ్యాపారంలో నష్టాలు, సరైన సమయంలో సరైన నిర్ణయా లు తీసుకోలేకపోవడం, తెలివితేటలు లేకపో వడం, కుటుంబంలోని స్త్రీల వల్ల ఇబ్బందులు, షేర్లలో నష్టం కలుగుట వంటి ఇబ్బందులు సంభవిస్తాయి. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, చర్మవ్యాధులు, తీర్పులు సరిగ్గా చెప్పలేకపోవడం, అనుమానం, తరుచుగా ధన నష్టం సంభవించడం వంటి కష్టాలు కలుగుతాయి. ఈ బాధల నుండి విముక్తి పొంది బుధగ్రహ అనుగ్రహం పొందటానికి విష్ణు సహస్రనామామం పారాయణ చేయడం. వేంకటేశ్వరస్వామి, విఘ్నేశ్వరున్ని ప్రార్థించుట వారికి సంబంధించిన క్షేత్రాలను దర్శించడం, ఆవుకు పచ్చగడ్డి, తోటకూర వంటివి ఆహారంగా అందజేయాలి. పెసలు దానం చేయాలి. విద్యార్థులు పుస్తకాలు దానం చేయడం వల్ల బుధగ్రహ అనుగ్రహం పొందవచ్చు.



(ఇంకావుంది)

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

**పేరు** : .............................

**పుట్టిన తేదీ** : .............................

**పుట్టిన సమయం** : ......................

**పుట్టిన వూరు (మండలం)** : .............

**ప్రశ్న** : .............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'భవిత'
'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com